# సాగునీటి ప్రాజెక్టుల పనుల్లో పురోగతి సాధించాలి: కలెక్టర్

విశాలాంధ్ర - విజయనగరం: జిల్లాలో తలపెట్టిన సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన అన్ని రకాల ప్రక్రియలను త్వరిత గతిన ముగించాలని, పెండింగ్ పనులను నిర్ణీత కాలంలో పూర్తి చేయా లని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి. ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. తోటపల్లి, తారక రామ తీర్థసాగర్, ఉత్త రాంధ్ర సుజల స్రవంతి, వెంగళరాయ సాగర్ తదితర ప్రాజెక్టుల భూసేకరణ, పరిహారం చెల్లింపు తదితర అంశాలపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం ఆమె సమీక్షా సమావేశం నిర్వ హించారు. అత్యధిక ప్రాధా న్యత ఇచ్చి సాగునీటి ప్రాజెక్టులను నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని, ఆ దిశగా రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. తారకరామ తీర్థ సాగర్ ప్రాజెక్టు, తోటపల్లి ప్రాజెక్టు పరిధిలో ఉన్న సాంకేతిక సమస్యలను అధిగమించి మరిన్ని ఫలితాలు సాధించాలని నిర్దేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, ప్రత్యేక ఉప కలెక్టర్లు వెంకటేశ్వరరావు, సుదర్శన్ దొర, పద్మలత, ఇరిగేషన్ ఎస్ఈ సుగుణాకర్‌రావు, తోటపల్లి ఈఈ రామచంద్రరావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల ఆక్రమణ తగదు

విశాలాంధ్ర - రామభద్రపురం: మండల కేంద్రంలో కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములను కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటున్నారని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు ఆరోపించారు. శుక్రవారం శివాలయం పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని దర్జాగా ఆక్రమించుకొని వెంచర్లు వేసుకొని అమ్ముకుంటుంటే ప్రభుత్వ అధికారులు, నాయకులు వారికి సహకరించడం చాలా దారుణమని అన్నారు. సీఐటీయూ నాయకులు బలస శ్రీను మాట్లాడుతూ ఎక్కడ సెంటు భూమి కనబడినా అధికార పార్టీ నాయకులు ఆక్రమించు కుంటున్నారని అన్నారు. వారి అరాచకాలను ప్రభుత్వ అధికారులు అడ్డుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# మోడీ రాక్షస పాలన నుంచి దేశాన్ని కాపాడాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: మోడీని గద్దె దించండి..దేశాన్ని కాపాడండి...అని ప్రజలకు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం హుకుంపేట, శాంతినగర్, నాగవంశం వీధిలలో సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో ప్రచార భేరి నిర్వహించారు. మత విద్వేషాలు రెచ్చగొట్టడం, మన భారత రాజ్యాంగాన్ని లౌకిక తత్వాన్ని విధ్వంసం చేయడం, కార్పొరేట్ల దేశంగా మార్చడం, మోడీ చేస్తున్న దుర్మార్గాలను ప్రశ్నించే వారిపై కేసులు నమోదు చేయడం తగదన్నారు. మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకపోగా ఉత్తరాంధ్ర జిల్లాలకు తల మానికంగా ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను అమ్మేస్తున్నారన్నారు. మోడిని ప్రశ్నించేది ఒక్క కమ్యూనిస్టు లేనని అన్నారు. టీడీపీ వైసిపి, జనసేన మోది విధానాలు బలపరుస్తూ రాష్ట్రానికి ద్రోహం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు బాయి రమణమ్మ, ఎస్.రంగరాజు, బుగత పావని, పొందూరు అప్పల రాజు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పి.రమణమ్మ, సీపీఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు బి.రమణ, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రాము, రవి, సోమేష్, రాజు, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎస్.సునీల్, బుర వాసు, సీపీఎం శాఖ కార్యదర్శులు వి.రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి: మోడీ రాక్షస పాలన నుంచి దేశాన్ని కాపాడాలని కోరుతూ పట్టణం జెండా మహల్ సెంటర్ నుండి సీపీఐ, సీపీఎం నాయకులు శుక్రవారం ప్రచారం చేపట్టాయి.సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి

అలమండ ఆనందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న, పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వి.శంకర్రావు, ఎ.సురేష్, ఎస్.గోపాల్, కె.మణికుమార్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం తొమ్మిదేళ్ల కాలంలో దేశాన్ని అధోగతి పాలు చేసిందని, దేశ సంపదను ఆదాని, అంబానీకి అమ్మేస్తూ దేశాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని, కుల మతాల పేరుతో విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. ప్రజలందరూ దేశంలో బీజేపీని ఓడించకపోతే ప్రజాస్వామ్యం పెద్ద ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో జీఎస్టీ పేరుతో మధ్యతరగతి వ్యాపారులను రోడ్డు పాలు చేశారని అన్నారు. ఈ దుర్మార్గమైన పరిపాలనకు వ్యతిరేకంగా ప్రజా కార్మిక రైతు ఉద్యోగ సంఘాల మద్దతు తెలిపి వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు సిద్ధంగా కావాలని పిలుపునిచ్చారు.

తెర్లాం/బాడంగి: బాడంగి మండలంలోని కోడూరు, అచ్చిపేట గ్రామాల్లో సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో ప్రచార భేరి నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ప్రతి వ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయవలసిన సమయం ఆసన్నమైందన్నారు. బీజేపీ - ఆర్ఎస్ఎస్ కూటమి అన్నదమ్ముల్లా కలిసి మెలసి ఉండవలసిన ప్రజల మధ్య మత విద్వేశపు చిచ్చు రాజేసిందన్నారు. పేదలు , సామాన్య ప్రజలు మోయలేనంత భారాలను పెంచుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కండి రాజు, సీతయ్య పాల్గొన్నారు.

## విశ్వవిద్యాలయాలు సమాజానికి పట్టుకొమ్మలు

విశాలాంధ్ర - నెల్లిమర్ల: విశ్వ విద్యాలయాలు సమాజానికి పట్టు కొమ్మలని సెంచూరియన్ విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్.రాజు అన్నారు. శుక్రవారం విశ్వ విద్యాలయంలో వివిధ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లతో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజాభివృద్ధికి సెంచూరియన్ విశ్వ విద్యాలయం చేయూతనిస్తుందన్నారు. భువనేశ్వర్ క్యాంపస్ నుంచి పాల్గొన్న అకాడమిక్స్ డీన్ డాక్టర్ పి.కె.మహంతి మాట్లాడుతూ సెంచూరియన్ విశ్వ విద్యాలయం విద్యార్థులకు విద్యను అందించడంతో పాటు సమాజాభివృద్ధికి ఏ విధంగా దోహదపడుతుందో వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పిఎస్‌వి రమణా రావు, అడ్మిషన్ల డైరెక్టర్లు డాక్టర్ పల్లవి, సుకాంత్ తదితరులు ప్రసంగించారు. ప్రొఫెసర్ కెవిజి కృష్ణ మూర్తి, డీన్ డాక్టర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ఎస్.వర్మ, డీన్ డాక్టర్ సన్నీ డియోల్, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్ళు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర - బొబ్బిలి: పార్టీలకతీతంగా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందు తున్నాయని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. శనివారం మండలంలోని గోపాలరాయుడు పేట సచివాలయ పరిధిలో గల రాజుపేట గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు అమలు పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ శంబంగి లక్ష్మి, వేణుగోపాలనాయుడు, జెడ్పీటీసీ సంకిలి శాంతకుమారి, బంటు త్రినాథరావు, బంటు అప్పలనాయుడు, ఎంపీటీసీ మర్రాపు సీతారాం, చిన్నం నాయుడు, దిబ్బగుడివలస సర్పంచ్ చింతల రామారావు, మండల జేసీఎస్ కన్వీనర్ తమ్మిరెడ్డి దామోదర్, మాజీ సర్పంచ్ అక్కేన గౌరమ్మ, ఎంపీడీఓ అల్లు భాస్కరరావు పాల్గొన్నారు.

## నిర్వాసితుల కాలనీలను సందర్శించిన కలెక్టర్

విశాలాంధ్ర - భోగాపురం: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్వాసితుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్ అండ్ ఆర్ కాలనీలను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి శుక్రవారం సందర్శించారు. నిర్వాసితులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. తక్షణమే వాటిని పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికా రుల ను ఆదేశించారు. కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ముందుగా పోలిపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీని సందర్శించారు. కాలనీలో పర్య టించి నిర్వా సితులు, స్థానిక గ్రామ పెద్దలతో మాట్లా డారు. పోలిపల్లి నిర్వాసిత కాలనీని పంచాయతీగా ఏర్పాటు చేయాలని, యువతకు ఉపాధి కల్పించాలని, పోలిపల్లి జంక్షన్‌ను అభివృద్ధి చేసి ఆర్చ్‌ను ఏర్పాటు చేయాలని, అప్రోచ్ రోడ్డుకు కాలనీ రోడ్లను అనుసంధా నించాలని గ్రామ పెద్దలు కోరారు. అనంతరం గూడెపు వలస నిర్వాసిత కాలనీలో పర్యటించారు. నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాల భవనాలను పరిశీలించారు.

### ముఖ్యమంత్రి సభాస్థలాన్ని పరిశీలించిన కలెక్టర్

మే 3న భోగాపురం విమానాశ్రయానికి శంకుస్థాపన చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రానున్న నేపథ్యంలో బహిరంగ సభను నిర్వహించే ప్రాంతాన్ని కలెక్టర్ నాగలక్ష్మి, జెసి మయూర్ అశోక్ పరిశీలించారు. సభా వేదిక, హెలీపేడ్, పార్కింగ్, అప్రోచ్ రోడ్లు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో చర్చించారు. ఈ పర్యటనలో జిల్లా పంచా యితీ అధికారి శ్రీధర్‌రాజా, ట్రాన్స్‌కో ఎస్ఈ నాగేశ్వ ర్రావు, పిఆర్ ఎస్ఈ గుప్త, ఆర్ అండ్‌బి ఎస్ఈ జయ శ్రీ, ఇఇ రమణ, తాశిల్దార్ కోరాడ శ్రీనివాసరావు, ఎంపిడిఓ బంగారయ్య, అధికారులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - పూసపాటిరేగ: మండలంలోని గోవిందపురం గ్రామ సబ్ స్టేషన్ పరిధిలో గల వెంపడం, చింతపల్లి లైన్‌లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ అధికారి తెలిపారు. గోవిందపురంలో గల 33 / 11 కేవీ సబ్ స్టేషన్ మరమ్మత్తులు నిమిత్తం శనివారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సరఫరా వుండదని తెలిపారు. వినియోగదారులు గమనించాలని కోరారు.

## శ్రీ చైతన్య టెక్నోలో గ్రాడ్యుయేషన్ డే

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: శ్రీ చైతన్య టెక్నో స్కూల్ రింగ్ రోడ్ బ్రాంచ్ నందు ప్రీ ప్రైమరీ యూకేజీ చదువుతున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి వి.శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీధర్ బాబు ప్రతి సంవత్సరం ప్రీ ప్రైమరీ నుంచి ప్రైమరీకి ప్రమోట్ అవుతున్న విద్యార్థులందరికీను గ్రాడ్యుకేషన్ డే జరగడం మాకు గర్వకారణం అని తెలియజేశారు.

# నగరాభివృద్ధిలో కోలగట్ల కృషి మరువరానిది

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: నగర అభివృద్ధిలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి కృషి మరువరానిదని రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబు కొనియాడారు. నగరంలోని 46వ డివిజన్లో 16.50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రారంభించారు. అనంతరం కాపు సామాజిక భవనాన్ని, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. జిల్లా కాపు సంక్షేమ సంఘం నాయకులు ఆయనకు ఉచిత రీతిన సత్కరించారు. ప్రజా సమస్యలను తెలుసుకుని వెనువెంటనే పరిష్కరించడంలో ఆయన చూపుతున్న చొరవ ప్రజల అదృష్టమని అన్నారు. అలాగే కామాక్షి నగర్‌లో ఉన్న వెలమ సంక్షేమ భవనానికి రహదారి సౌకర్యం కల్పించాలని వెలమ సంఘం ప్రతినిధులు కోరిన వెంటనే రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి రోడ్డు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ రేవతి దేవి, స్థానిక కార్పొరేటర్ బొద్దూరు గోవిందమ్మ, వెలమ సంక్షేమ సంఘం, కాపు సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## జగనన్నే మళ్లీ సీఎం కావాలి: ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర - శృంగవరపుకోట: రాష్ట్ర ప్రజలు అన్ని విధాలుగా ఆదుకుంటున్న జగన్ పాలన మళ్లీ కావాలని, సీఎం కావాలని ముక్తకంఠంతో కోరుకుంటున్నారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఎస్.కోట పట్టణంలోని కాపువీధి, బ్రాహ్మణ వీధి ప్రాంతాల్లో గురువారం రాత్రి 'జగనన్నే మా భవిష్యతు - మా నమ్మకం నువ్వే జగన్‌లో ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా చేసిన మోసాలను ప్రజలు గ్రహించారన్నారు. అందుకే రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో కుటుంబ సభ్యుల కన్నా సీఎం జగనే ప్రాణంగా విశ్వసిస్తున్నారని గుర్తు చేశారు. మన రాష్ట్ర భవిష్యత్తుపై ప్రజాభిప్రాయాన్ని సేకరించడమే "జగనన్నే మా భవిష్యత్తు" ప్రచారం లక్ష్యమని, 8296082960 ఫోన్ నెంబరుకు మిస్డ్ కాల్ ఇచ్చి ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి, రాష్ట్ర డైరెక్టర్ వాకాడ రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమార్, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, పుణ్యగిరి ట్రస్టు చైర్మన్ పొలమరశెట్టి రామకృష్ణ, సీనియర్ నాయకులు కొట్టాం చంద్రరావు, ఏఎంసీ డైరెక్టర్ డి.పార్వతి, వార్డు సభ్యులు మజ్జి శేఖర్, ఎంపీటీసీలు ఎం.దుర్గాప్రసాద్, కడారి అప్పయ్య, ముఖ్య నాయకులు కడారి జయశంకర్, గణేష్, మోపాడ కోటి పాల్గొన్నారు.

## ఆరోగ్య వివరాలను పక్కాగా నమోదు చేయాలి

విశాలాంధ్ర - బెలగాం: గ్రామీణ ప్రాంతాల్లో ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా వైద్య సేవలు పొందుతున్న వారి ఆరోగ్య వివరాలను వైద్య సిబ్బంది పక్కాగా నమోదు చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు అన్నారు. నడిమింగదబవలనలో కుటుంబ డాక్టర్ ప్రోగ్రాంను సందర్శించారు. శిబిరంలో ఏర్పాటు చేసిన మందులు, పరీక్షల కిట్లను పరిశీలించారు. అనంతరం 104 వాహనంలో ఆరోగ్య తనిఖీలకు ఉపయోగపడే పరికరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. కృష్ణంరాజు, డా. సాహితి, సూపర్ వైజర్లు జయలక్ష్మి, జయగౌడ్, వైద్య సిబ్బంది, 104 సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విలువ ఆధారిత పెంచాలి

### పీఓ విష్ణు చరణ్

విశాలాంధ్ర - పార్వతీపురం: అటవీ ఫలసాయాల విలువ ఆధారితను పెంచాలని పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్ అన్నారు. టి.పి.ఎం.యు (వెలుగు) లక్ష్యాలు, ప్రగతిపై ఐటీడీఏ గిరిమిత్ర సమావేశ మందిరంలో శుక్రవారం సంబంధిత అధికారులు, సిబ్బందితో సమీక్షించి మాట్లాడారు. నిర్దేశిత లక్ష్యాలు సాధించాలని స్పష్టం చేశారు. ఐటీడీఏ పరిధిలో గల 54 వన్‌ధన్ వికాస్ కేంద్రాలను పూర్తి స్థాయిలో పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గిరిజనులకు మంచి ధర రావాలని, వారి ఆర్థిక పరిపుష్టి పెరగాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో టి.పి.ఎం.యు ఏపిడి వై.సత్యం నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

# మన్యంలో ప్రిన్సిపల్ సెక్రటరీ పర్యటన

## ముగ్గురు సస్పెండ్, ఇద్దరికి ఛార్జ్ మెమోలు

విశాలాంధ్ర - సీతంపేట: సీతంపేట మన్యంలో ప్రిన్సిపల్ సెక్రటరీ ఎడ్యుకేషన్ ప్రవీణ్ ప్రకాష్ పర్యటించారు. సీతంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. 8వ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల నోట్ పుస్తకాలను తనిఖీ చేశారు. గణితం సిలబస్ పూర్తి చేయడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో నాడు నేడు పనులు పూర్తి కాకపోవడంపై ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మర్రిపాడు ఎంపీపీ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో సగం మంది విద్యార్థులు బెంచీల మీద, సగం మంది విద్యార్థులు నేల మీద కూర్చోవడంపై అసహనం వ్యక్తం చేశారు. విద్యా బోధన సక్రమంగా లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి లోపాలను గుర్తించి సీతంపేట ఎంఈఓ ఆనందరావు, మర్రిపాడు ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా సచివాలయ సిబ్బంది ఇంజనీరింగ్ అసిస్టెంట్ పూర్ణచంద్రరావు విలేజ్ అసిస్టెంట్ ఎస్.సుమలతలకు మెమోలు జారీ చేశారు. జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా పంపిణీ చేయాల్సిన చెక్కీలు గడువు తేదీ ముగియడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షల్లో జీతాలు ఇస్తున్న పర్యవేక్షణ ఎందుకు చేయట్లేదు అని ఎంఈవోను ప్రశ్నించారు. మరో 15 రోజుల్లో మళ్ళీ జిల్లాకు వస్తా, అప్పటికి అన్ని సమస్యలు పరిష్కారం అవ్వాలని, అందుకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆర్జేడీ జ్యోతి కుమారికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీఓ కల్పనకుమారి, పాలకొండ సబ్ కలెక్టర్ నూరులు కమర్, డిప్యూటీ ఈవో విజయ్ కుమారి, ఈఈ జి.మురళి పాల్గొన్నారు.

## పెదబొండపల్లి పీఏసీఎస్ చైర్మన్‌గా శివున్నాయుడు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: మండలంలోని పెద బొండపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా వెంకంపేట గ్రామానికి చెందిన తీళ్ళ శివున్నాయుడు నియమితులయ్యారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు క్యాంపు కార్యాలయంలో శివున్నాయుడుకు నియామక పత్రాన్ని అందజేశారు. శివున్నాయుడుకు ఎంపీపీ మజ్జి శోభారాణి, జెడ్పీటీసీ బాలగ రేవతమ్మ, వైస్ ఎంపీపీ సిద్దా జగన్నాథం, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మరడాన భాగ్యశ్రీ, వైస్ చైర్మన్ వానపల్లి శంకరరావు, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్మన్లు కొండపల్లి రుక్మిణి, ఇందుపూరు గున్నేష్, ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్‌లు అభినందనలు తెలిపారు.

## ఇఫ్తార్ విందులో విష్ణు చరణ్

విశాలాంధ్ర - పార్వతీపురం: ఇఫ్తార్ విందు కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక శ్రీ వేంకటేశ్వర కల్యాణ మండపంలో జరిగింది. జిల్లా ఇన్‌ఛార్జి జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రేమ, దయా, దాతృత్వానికి రంజాన్, ముస్లిం మతం ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, ముస్లిం సోదరులు షేక్ షఫీ, షేక్ జలాల్, సయ్యద్ ఇబ్రహీం, ఎం.డి. ఫారుక్ ఖాన్, షేక్ అబ్బు, మైనారిటీ సంక్షేమ శాఖ పర్యవేక్షకులు సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

## అప్పయ్యపేటలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

విశాలాంధ్ర - సీతానగరం: ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శ్రీ భోగేవల్లి అమ్మవారి పండగ సందర్భంగా అప్పయ్య పేట గ్రామంలో 10 విద్యుత్ స్తంభాలు శుక్రవారం వేసినట్లు ఎంపీటీసీ బురిడి సూర్యనారాయణ తెలిపారు. పండుగ దృష్ట్యా గ్రామంలో అన్ని లైన్లు సరిచేస్తూ, కొత్త విద్యుత్ స్తంభాలు వేయడం జరుగుతుందని ఏఈ కోట్ల సోమేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్మన్, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - బెలగాం: గిరిజనులు సాగు చేసుకుంటున్న భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సంగం కోరారు. ఈ మేరకు శుక్రవారం పార్వతీపురం మండలం పెదమరికి పంచాయతీ శివందొరవలస, చిన మరికి గ్రామాలకు చెందిన పలువురు గిరిజనులతో ఆయన ఎమ్మెల్యే అలజంగి జోగారావును కలసి సమస్యను తెలిపారు. గతంలో పట్టణానికి చెందిన మాజీ సైనికుడికి ప్రభుత్వం వారు నిబంధనల ప్రకారం కొంత భూమిని కేటాయించగా సదరు వ్యక్తి ఆ భూమితో పాటు మరికొంత భూమిని ఆక్రమించుకొని గిరిజనులు వేసిన కందిమొక్కలను తన మనుషులతో పీకి వేశారని అన్నారు. ఇప్పటికైనా స్పందించి గిరిజనులకు చెందిన భూమిని గిరిజనులకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెల్లిక చిన్నారావు, కొండగొర్రి శశిరేఖ, శిరపాడు, మంగ, రాణి, భారతీ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో చిరు ధాన్యాలను ప్రోత్సహించాలి

విశాలాంధ్ర - పార్వతీపురం: చిరు ధాన్యాలను ప్రోత్సహించాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు వాకాడ నాగేశ్వరరావు అన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి సమీక్షా సమావేశం కలెక్టర్ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగింది. వాకాడ మాట్లాడుతూ చిరు ధాన్యాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఇప్పటికే 126 క్వింటాళ్ల విత్తనాలు జిల్లాకు కేటాయించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లా ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతీ ఎకరానికి సాగు నీరు అందాలని అధికారులకు ఆదేశించారు. రైతులకు అన్ని వివరాలు పూర్తి స్థాయిలో అందించాలని ఆయన అన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ రాబర్ట్ పాల్ వ్యవసాయ శాఖ సమగ్ర నివేదికను సమర్పించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ పద్మ, సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ నాయక్, జిల్లాల్లోని వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ అధికారులు పాల్గొన్నారు.

## మన్యం మొబైల్ టవర్స్‌కి నీతి అయోగ్ ప్రశంస

విశాలాంధ్ర - బెలగాం: పార్వతీపురం మన్యం జిల్లాలో టవర్స్ ఏర్పాటుపై నీతి అయోగ్ ట్వీట్ చేసి ప్రశంసించింది. పార్వతీపురం మన్యం జిల్లాలో సుదూర మారుమూల గ్రామాల ప్రజలకు మొబైల్ కనెక్టివిటీ సమస్యల పరిష్కారానికి (టు రిసాల్వ్ మొబైల్ కనెక్టివిటీ ఇష్యూస్ ఫర్ ఇట్స్ సిటిజన్స్) అంటూ నీతి అయోగ్ ట్వీట్ చేసింది. దీనిని దాదాపు ఏడు వేల మంది దీనిని చూసారు. పార్వతీపురం మన్యం జిల్లాలో టవర్స్ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పెద్ద ఎత్తున చొరవ చూపడం, ఇప్పటికే జియో ఐదు టవర్ల నుండి సిగ్నల్స్ విడుదల చేయడం జరిగింది. జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం పట్ల జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు కళ్లజోళ్లు పంపిణీ

విశాలాంధ్ర - కురుపాం: రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పాఠశాల విద్యార్థుల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా కురుపాం మండలంలో మొండెంకల్లు, నీలకంఠపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని నున్న పాఠశాలల విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు జిల్లా కంటి వెలుగు సెల్ నేత్ర వైద్యాధికారి డా నగేష్ రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు మండలంలో నేత్ర పరీక్షలు నిర్వహించి కళ్లజోళ్లు అవసరం అయిన మొత్తం 42 మంది విద్యా ర్థులకు ఆరోగ్య కార్యకర్తలు ద్వారా కంటి అద్దాలు అందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గిరిజ కుమారి, ఆరోగ్య పర్యవేక్షకుడు సత్యరాజ్ పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్‌లో జమ్మాన

విశాలాంధ్ర - బెలగాం: 6వ వార్డు కౌన్సిలర్ మజ్జి పారినాయుడు, వార్డు ముఖ్య నాయకుల ఆహ్వానం మేరకు శుక్రవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ఏపీ టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ అన్నారు. ఈ సందర్భంగా జమ్మాన మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రి అయిన తర్వాత వారి సారథ్యంలో ప్రవేశపెట్టిన అనేక సంక్షేమాభివృద్ధి పథకాలు, సుపరిపాలన ద్వారా ప్రజలకు చేస్తున్న మేలును క్షేత్ర స్థాయిలో గడప గడపకు వెళ్లి ప్రజలకు వివరించి ప్రభుత్వం చేస్తున్నటువంటి కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, పెద్ద ఎత్తున ప్రజలు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర విజయనగరం: ముస్లిం సోదరులు 30 రోజుల ఉపవాసదీక్ష ఎంతో నిష్ఠతో.. భక్తి శ్రద్ధలతో జరుపుకున్న తర్వాత రంజాన్ పండుగ జరుపుకుంటున్న సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) శుభాకాంక్షలు తెలిపారు. ఉపవాస దీక్ష మనిషిలో త్యాగం, కరుణ, సానుభూతి, ప్రేమను పెంచుతుంది అని ప్రస్తావిస్తూ అల్లా దీవెనలతో ప్రజలందరూ సుఖ, సంతోషాలు, సకల శుభాలు కలగాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## ఉపాధి కల్పించాలని దివ్యాంగుడు వినతి

విశాలాంధ్ర - పార్వతీపురం: ఉపాధి కల్పించి ఆదుకోవాలని పాలకొండ పట్టణానికి చెందిన పి.నాగేంద్రబాబు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్‌ను కోరారు. దివ్యాంగుడైన నాగేంద్రబాబు ఎం.ఏ, బి.ఈ డి చదివారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టరును కలిసి వినతి సమర్పించారు. అదేసమయంలో జాతీయ సివిల్ సర్వీసెస్ దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఉన్నారని తెలిసి సమావేశ మందిరం వద్ద నాగేంద్ర వేచిఉన్నారు. సివిల్ సర్వీసెస్ దినోత్సవం ముగించి బయటకు వచ్చిన జిల్లా కలెక్టర్ నేలమీద కూర్చున్న నాగేంద్ర బాబును చూసి నేరుగా అతనివద్దకు విచ్చేసి వికలాంగ కుర్చీని తెప్పించి కుర్చీలో కూర్చుండబెట్టారు. తన అభ్యర్థనను విన్నవించి తనకు శాశ్వత ఉపాధి కల్పించాలని కోరారు. వెంటనే నాగేంద్ర బాబు అందజేసిన వినతి పత్రాన్ని జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావుకు అందజేసి పరిశీలించాలని ఆదేశించారు.

## రైతు భరోసాకు రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

విశాలాంధ్ర - పాచిపెంట: రైతు భరోసా పథకం కోసం అర్హులైన రైతుల పేర్లను రిజిస్ట్రేషన్ చేయించాలని వ్యవసాయాధికారి కె.తిరుపతిరావు సిబ్బందికి ఆదేశించారు. శుక్రవారం మండల

వ్యవసాయ శాఖ కార్యాల యంలో వ్యవసాయ శాఖ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రైతు భరోసాకు 30వ తేదీ, వ్యవసాయ పరికరాలకు 28వ తేదీ ఆఖరు కాబట్టి అర్హులైన రైతులను గుర్తించాలని అన్నారు. అనర్హులను తొలగించాలని చనిపోయిన వారి స్థానంలో వారి యొక్క నామినీని నమోదు చేయాలని తెలి పారు. అనంతరం రాబోయే ఖరీఫ్ సీజన్‌కి సంబంధించిన విత్తనాలు, చిరుధా న్యాలు, ఎరువుల ప్రణాళికను తయారు చేయించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి హైమావతి, ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

విశాలాంధ్ర - శృంగవరపుకోట: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తోందని మండల విద్యాశాఖ అధికారి పి.సత్యనారాయణ అన్నారు. మండలంలోని చామలపల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మంచి వసతులు, విద్యావంతులైన సుశిక్షితులైన ఉపాధ్యాయులు గల పాఠశాలలో క్రమశిక్షణ అలవరచుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి గ్రామానికి మంచి పేరు తీసుకొరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సూర్యారావు, పాఠశాల కమిటీ చైర్మన్ ఎన్.మంగ, ప్రధానోపా ధ్యాయులు పి.జి.ఎస్. సతీష్ కుమార్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ప్రకాశరావు, మంగమ్మ, అప్పలరాజు, అప్పలనాయుడు పాల్గొన్నారు.

## సిటియూలో ముగిసిన వర్క్‌షాప్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో "ఫండమెంటల్ గ్లాసరీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ (ఇంగ్లీష్-హిందీ-తెలుగు)" అంశంపై ఐదు రోజుల వర్క్‌షాప్ ముగిసింది. దీనికి జాతీయ విద్యా మంత్రిత్వ శాఖ సారధ్యంలోని కమీషన్ ఫర్ సైంటిఫిక్ అండ్ టెక్నికల్ టెర్మినాలజీ (సిఎస్‌టిటి)

సహకారం అందించారు. గురువారం విశ్వ విద్యాలయంలోని సెమినార్ హాల్లో వ్యాలెడెక్టరీ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో 2855 ఇంగ్లీష్ - హిందీ పదాలకు తెలుగులో అర్థాలను రూపొందించారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌టిటి తరఫున జైసింగ్ రావత్ పాల్గొని ప్రధానోపన్యాసం చేశారు. విశ్వవిద్యాలయంలో వర్క్ షాప్ నిర్వహించుకునేందుకు అనుమతి ఇచ్చినందుకు ఉపకులపతి టి.వి. కట్టిమణికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి కంప్యూటర్ సైన్స్ విభాగం హెడ్ డా. బొంతు కోటయ్య సమన్వయకర్తగా వ్యవహరించగా, స్కూల్ ఆఫ్ బిజినెస్ మేనేజిమెంట్ డీన్ ప్రొ. జితేంద్ర మోహన్ మిశ్రా, స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ డీన్ ప్రొ. శరత్ చంద్ర బాబు, పరిపాలన అధికారి డా. సూర్యనారాయణ పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర - జామి: మండలంలోని ఇద్దరు వ్యక్తులు అకాల మరణాలు పొందడంతో వారి కుటుంబాలను ఆదుకునేందుకు స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సిఎం రిలీఫ్ ఫండ్‌కు ప్రతిపాదించారు. వారికి సిఎం కార్యాలయం నుంచి చెక్కులు మంజూరు కావడంతో వాటిని శుక్రవారం బాధిత కుటుంబాలకు అందజేసారు. మండలంలోని అలమండ పంచాయతీ పరిధిలో కుద్ది పాలెంలో జాన కృష్ణ అనే వ్యక్తి ట్రాక్టర్ బోల్తాపడిన సంఘటన లోను, చింతాడ గ్రామానికి చెందిన ఎర్రసాయి ప్రమాదవశాత్తు మరణించారు. ఈ మేరకు స్థానిక అధికార పార్టీ నేతలు మండల కన్వీనర్ గొర్లె రవికుమార్ ద్వారా ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుకు విన్నవించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సిఎం రిలీఫ్ ఫండ్‌కు ప్రతిపాదనలు పంపించారు. కుద్దు పాలెం మృతుడు జాన కృష్ణ భార్య రాజేశ్వరి పేరున రూ.3లక్షలు, ఎర్ర సాయి తల్లి ఎర్ర లక్ష్మి పేరున ఒక లక్ష రూపాయలును ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గొర్లె సరయు, ఎంపిపి ఎస్.అరుణ, వైస్ ఎంపిపి గేదెల వెంకటరావు, మండల పార్టీ కన్వీనర్ గొర్లె రవికుమార్, సీనియర్ నేత కె.సూరిబాబురాజు, చింతాడ, అలమండ సర్పంచ్‌లు అప్పాన సుబ్రహ్మణ్యం, పాపమ్మలు, అలమండ ఉపసర్పంచ్ లగుడు దేముడుబాబులు పాల్గొన్నారు.

# మే 10 నాటికి సర్వే రాళ్ళు ఏర్పాటు పూర్తి చేయాలి

విశాలాంధ్ర - విజయనగరం: రెవెన్యూ, సర్వే సిబ్బంది, అధికారులు సమన్వయంతో పనిచేసి, రీ సర్వే ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నాగ లక్ష్మి.ఎస్ ఆదేశించారు. ఆర్డీవోలు, మండల తాసిల్దార్లు, డిటిలు, సర్వేయర్లతో శుక్రవారం సాయంత్రం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. భూముల రీ సర్వే, స్టోన్ ప్లాంటేషన్‌పై మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. మొదటి, రెండో దశల్లో ఇప్పటి వరకు, జిల్లా వ్యాప్తంగా సుమారు 50 శాతం సర్వే ప్రక్రియ పూర్తి కావస్తోందని చెప్పారు. రీ సర్వేకు సంబంధించి సర్వే రాళ్ళు, అవసరమైన పరికరాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పా రు. జిల్లాకు మరో 10 రోవర్లు వస్తున్నాయని చెప్పారు.

మే 10 నాటికి అన్ని గ్రామాల్లో రాళ్ళు పాతడము పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటికే సర్వే పూర్తి చేసిన 179 గ్రామాల్లో మరోసారి క్రాస్ చెక్ చేయాలని సూచిం చారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, కెఆర్‌ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ, సర్వే ఏడి త్రివిక్రమరావు పాల్గొన్నారు.

# లోతుగెడ్డలో గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - మెంటాడ: ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి ప్రజా సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అహర్నిశలు పాటుపడుతున్నారని డిప్యూటీ సీఎం, గిరిజన శాఖ మంత్రి పీడిక రాజన్న దొర అన్నారు. శుక్రవారం మండలంలో లోతుగెడ్డ పంచాయితీ పరిధిలో గల తోట వలస, కొండపర్తి, బాసరపాడు, కొండపర్తి బాడవ, సారాడవలస, జీరిక వలస, ఎర్రవాని వలస, ఉయ్యాడ వలస గ్రామలలో గడ ప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కొనసాగించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు, జెడ్పీటీసీ అధికార ప్రతినిధి లెంక రత్నాకర్ నాయుడు, వైస్ ఎంపీపీలు సారికి ఈశ్వరరావు, పొట్టంగి దుర్గ, ఎంపీడీవో త్రివిక్రమరావు, తహశీల్దార్ ఆదిబాబు, వెలుగు ఏపీఎం దేముడు బాబు, హౌసింగ్ ఏఈ ప్రసన్నకుమార్, మండల వైసీపీ సచివాలయ కన్వీనర్ కని మెరక త్రినాథ్, లోతుగెడ్డ సర్పంచ్ సారా భీమారావు, పొరుపు రెడ్డి అప్పలనాయుడు, రెడ్డి రాజప్పల నాయుడు, చొక్కాకు సన్యాసినాయుడు పాల్గొన్నారు.

# టీడీపీలో చేరికలు

విశాలాంధ్ర - బొబ్బిలి: నియోజకవర్గ పరిధిలో బాడంగి మండలంలో గల పి.వెంకంపేట, జీకేఆర్ పురం గ్రామాలలో సుమారు 20 కుటుంబాల వారు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. గ్రామ పెద్దలు వాసిరెడ్డి గణపతి, వాసిరెడ్డి సత్యనారాయణ, గంట సత్యనారా యణ, వాసిరెడ్డి అప్పలనాయుడు, జికెఆర్ పురం గ్రామ పెద్దలు మేకల భీముడు, మేకల సత్యం, వాకాడ సత్యం, గొట్టాపు జగన్, వంగపండు సత్యనారాయణ, రెడ్డి దాలినాయుడు ద్వారా బాడంగి మండల పార్టీ అధ్యక్షులు తెంటు రవిబాబు, మండల పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ లచ్చుపతుల సత్యం, రాష్ట్ర బీసీ సాధికారి కమి టీ సభ్యుడు బొంతు త్రినాధ నాయుడు, విజయనగరం పార్లమెంట్ బీసీ సాధికార సమితి కన్వీనర్ కొల్లి అప్పలనాయుడు, ఏగిరెడ్డి శ్రీధర్‌ల సమక్షంలో శు క్రవారం బొబ్బిలి కోటలో నియోజకవర్గ ఇన్చార్జ్ బేబినాయన చేతులమీదుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి టీడీపీలో చేరారు. కార్యక్రమంలో రెడ్డి మంతం నాయుడు, మేకల సత్యం, రాయితి వెంకటరమణ, వాసి పిల్లి అప్పన్న, కొల్లి శంకరి, రాయితి రాములు, మేకల ఆదినారాయణ, సాలీలు వెంకటి, రెడ్డి అప్పారావు, వంగపండు సత్తిబాబు, రెడ్డి సింహాచలం పాల్గొన్నారు.

# అక్రమ సస్పెన్షన్లు ఎత్తివేయాలి

విశాలాంధ్ర - బెలగాం: ఉపాధ్యాయులు, అధికారుల అక్రమ సస్పెన్షన్లను ఎత్తివేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి (యుఎస్‌పిఎస్) నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలతో సంఘ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ పార్వతీపురం మన్యం జిల్లా పర్యవేక్షణలో భాగంగా ఉపాధ్యాయులను అధికారులను అక్రమంగా సస్పెండ్ చేసారని, ఈ సస్పెన్షన్లను ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. వీరఘట్టం మండలం కెజిబివి పాఠశాలను సందర్శించినప్పుడు ఆ పాఠశాల విద్యార్థులకు సరిపడా పుస్తకాలు లేవని గుర్తించారని, దీనికి బాధ్యులను చేస్తూ జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.డి.వి రమణని, వీరఘట్టం ఎంఈఓని, జిసిడిఓని, కెజిబివి స్పెషల్ ఆఫీసర్ రోహిణిని సస్పెండ్ చేయడం తగదన్నారు. సరిపడ్డ పుస్తకాలు ఇవ్వకపోవడం ప్రభుత్వానిదే బాధ్యతని, సరిపడ్డా పుస్తకాలు వచ్చి పంపిణీ చేయకపోతే ఉపాధ్యాయులు భాద్యులవు తారన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఎస్. మురళీమోహన్ రావు, పిఆర్ టియు నాయకులు కాగాన విజయ్, ఎపిటిఎఫ్ నాయకులు ఎన్. బాలకృష్ణ, వి. ధనుంజయరావు, ఎస్.టి.యు నాయకులు కె. శ్రీనివాసపట్నాయక్, హెచ్ఎంఎ సంఘ నాయకులు పిసిహెచ్ శ్రీనివాసరావు, సాప్ నాయకులు యు. గోవింద్, పిఈటి సంఘం నాయకులు ఎం. మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర - తెర్లాం: తెర్లాం మండలం చినపాలవలస గ్రామంలో డా.బీ.అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవం జరిగింది. బొబ్బిలి నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి ఆర్‌వీఎస్‌కేకే రంగారావు (బేబినాయన), తెర్లాం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడుల చేతుల మీదుగా విగ్రహావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు నర్సుపల్లి వెంకటనాయుడు, నర్సుపల్లి వెంకటేష్, మఠ్రాపు యుగందర్, అమరాపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - విజయనగరం: సామరస్యానికి, సహృద్భావానికి, సర్వ మానవ సమానత్వానికి, కరుణ, దాతృత్వానికి ప్రతీక రంజాన్ పర్వదినమని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అన్నారు. రంజాన్ సందర్భంగా జిల్లాలోని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ సన్మార్గంలో పయనించాలని కోరారు. అదే పవిత్ర రంజాన్ మానవాళికి ఇచ్చే శుభ సందేశమని పేర్కొన్నారు.

## పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్లు జైలు

విశాలాంధ్ర- విజయనగరం క్రైమ్: ఫోక్సో కేసులో నిందితునికి 20 ఏళ్ల జైలు శిక్షతోపాటు 16 వేల రూపాయలు జరిమానా విధిస్తూ ఫోక్సో న్యాయస్థానం తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా దిశ మహిళా పోలీసు స్టేషనులో 2021, సెప్టెంబర్ 21న నమోదైన పోక్సో కేసులో నిందితుడైన గంట్యాడ మండలం కొర్లాం గ్రామానికి చెందిన కారు చిన్నారావుకు ప్రత్యేక పోక్సో న్యాయస్థానం శిక్ష విధిస్తూ శుక్రవారం తీర్పు వెల్లడించిందని తెలిపారు.

## కొత్తపేటలో జగనన్నే మా భవిష్యత్

విశాలాంధ్ర - పాచిపెంట: కోటికి పెంట పంచాయతీ పరిధిలో గల కొత్తపేట గిరిజన గ్రామంలో సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు ఆధ్వర్యంలో జగనన్న మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. వచ్చే ఎన్నికలలో మళ్లీ జగన్‌ను ముఖ్యమంత్రి చేయాలని అభ్యర్థించారు. గిరిజనులకు ప్రభుత్వ పథకాల అందడంతో ఆనందంగా జీవనం సాగిస్తున్నారని సర్పంచ్ అప్పలనాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా సతీష్

విశాలాంధ్ర - దత్తిరాజేరు :మరడాం, కోరపుకొత్తవలస గ్రామ సచివాలయ పరిధిలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న సతీష్ కి ఉత్తమ సేవలు అందిస్తున్నందుకు గాను శుక్రవారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా కలెక్టర్ ఆఫీస్ లో ఉత్తమ సేవా పురస్కారాన్ని అందించారాని మరడాం గ్రామ సర్పంచ్ పోతల రామలక్ష్మి తెలియజేసారు.

## లోకం మాధవి ఆధ్వర్యంలో ఉచిత ఎంసెట్ శిక్షణ

విశాలాంధ్ర - భోగాపురం: పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని లోకం ప్రసాద్ పేర్కొన్నారు. జనసేన నాయకురాలు మాదవి లోకం ఆధ్వర్యంలో చేపట్టిన యువ భరోసా కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గం లోని పేద విద్యార్థులకు ఎంసెట్ రిజిస్ట్రేషన్ కోచింగ్ ఉచితంగా ఇస్తున్నారు. దీనిలో భాగంగానే ఏప్రిల్ 15 నుండి నియోజకవర్గంలోని సుమారు 250 పైచిలుకు విద్యార్థులకు మిరకిల్ కాలేజీలో ఉచితంగా ఎంసెట్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. విద్యార్థులకు ఎప్పుడు అండగా జనసేన నాయ కురాలు లోకం మాధవి అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు కావలసిన పుస్తకాలు, మెటీరియల్స్‌ని పంపిణీ చేశారు.

## వంగర ఎస్ఐగా జనార్ధనరావు

విశాలాంధ్ర - వంగర: వంగర ఎస్ఐగా జనార్ధనరావు బాధ్యతలు స్వీకరించారు. సంతకవిటి నుంచి అతను బదిలీపై వంగరకు వచ్చారు. వంగర ఎస్ఐగా పని చేసిన లోకేశ్వరరావు సంతకవిటి మండలానికి బదిలీపై వెళ్లారు.

## వైఎస్సార్ బీమా అందజేత

విశాలాంధ్ర - వంగర: లక్ష్మింపేట గ్రామానికి చెందిన లోపింటి నాగమణికి వైఎస్సార్ బీమా సాయం కింద 10 వేల రూపాయలను అందజేశారు. ఎంపీపీ సురేష్‌ముఖర్జీ అందజేశారు. నాగమణి భర్త ఇటీవల లోపింతి శంబరి హఠాత్తుగా మరణించటం వల్ల ఆమెకు బీమా సాయాన్ని అందజేశారు.

## ప్రభుత్వ సాధారణ ఆసుపత్రికి దివీస్ విరాళం



విశాలాంధ్ర - విజయనగరం: జిల్లాలో మహిళా శిశు ఆరోగ్య సేవలు అందించడంలో కీలకంగా ఉన్న నగరంలోని ఘోషాసుపత్రికి, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి దివీస్ ఫార్మా పరిశ్రమ యాజమాన్యం రూ.5 లక్షలు విరాళంగా అందజేసింది. ఈ మేరకు చెక్కును జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ద్వారా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా పద్మలీల, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎస్. అప్పల నాయుడులకు శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో జెడ్పీ చైర్మన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గోషా హెచ్.ఓ.డి డా. అరుణ కుమారి, జిల్లా పరిషత్ సిఇఓ డా.అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐకు ప్రశంసాపత్రం

విశాలాంధ్ర - రామభద్రపురం: స్థానిక ఎస్సై సురేంద్రనాయకు జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అధికారి దీపిక పాటిల్ చేతుల మీదుగా శుక్రవారం ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఇటీవల ఆరిక తోట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదాన్ని లోతుగా దర్యాప్తు జరిపి 4గురు ముద్దాయిలను హత్య ప్రయత్నం కేసులో అరెస్టు చేసినందుకు ఈ ప్రశంస పత్రం ఎస్పీ అందజేశారని ఎస్ఐ తెలిపారు.

## సిబ్బంది విధులు సక్రమంగా నిర్వర్తించాలి

### మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు

విశాలాంధ్ర - బొబ్బిలి: పట్టణం మల్లమ్మ పేటలో మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసరావు శుక్రవారం శానిటరీ ఇన్స్పెక్టర్, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు, పర్యావరణ ఇంజనీరు, వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీ వారితో మల్లమ్మ పేట, రామన్న దొరవలస రోడ్డు ఏరియాలలో పర్యటించారు. మల్లమ్మ పేటలో జరుగుతున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. మల్లమ్మ పేట పండుగ దృష్ట్యా ఏర్పాటు చేసిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల వివరాలను శానిటరీ ఇన్స్పెక్టర్ వారి నుండి అడిగి తెలుసుకున్నారు. పండుగ పూర్తయిన వరకు సెక్రటరీలకు, కార్మికులకు సెలవులు రద్దు చేయబడ్డాయని తెలిపారు.

## అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: పవిత్ర ఆరాధనకు, ధార్మిక చింతనకు, దైవభక్తికి, క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీక రంజాన్ అని, అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదర, సోదరీమ ణులకు శుక్రవారం శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొట్టిశలో జగనన్నే మా భవిష్యత్

విశాలాంధ్ర - వంగర: మండలంలో కొట్టిశ గ్రామంలో శు క్రవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వంగర ఎంపీపీ సురేష్ ముఖర్జీ పాల్గొని పథకాలపై ప్రజలకు వివరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోందని అన్నారు. రాబోవు 2024 ఎన్నికలలో కూడా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ డైరెక్టర్ కర్రి నారాయణ, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు,గ్రామ వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలించిన ఎంపిడిఓ

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని లచ్చయ్యపేట గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులను ఎంపిడిఓ ప్రసాద్, ఏపిఓ భానులు శుక్రవారం సందర్శన చేశారు. వేతనదారులతో మాట్లాడి కొలతలు ప్రకారం పనులు చేయాలని,ప్రభుత్వం నిర్ణయ ంచిన వేతనాన్ని పొందాలని సూచించారు. ఈకార్యక్ర మంలో టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంటు, వేతనదారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సలహా మండలి సమావేశం

విశాలాంధ్ర - సీతానగరం: స్థానిక మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి సవరపు అవినాష్ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ సలహా సమావేశం నిర్వహించారు. రైతు భరోసా కేంద్రంల ద్వారా చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాలు పూర్తిచేయాలని కోరారు. ఈసమావేశంలోఅన్ని గ్రామసచివాలయంల వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటిసి మృతి

విశాలాంధ్ర - సీతానగరం: మండల కేంద్రంలోని పెదబోగిలి మాజీ ఎంపిటిసి దండి సీతమ్మ శుక్రవారం ఉదయం మృతిచెందారు. ఆమె గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలిసిందే. చికిత్స పొందుతూ శుక్రవారం పార్వతీపురం ఆసుపత్రిలో మరణించారు. ఆమెమృతి పట్ల పెదబోగిలి పంచాయతీ నాయకులు, పెద్దలు, మండల టీడీపీ నాయకులు సంతాపం వ్యక్తంచేశారు.

## ఇదేమి ఖర్మ రాష్ట్రానికి

విశాలాంధ్ర - సీతంపేట: మండలం పూతికవలసలో రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమాన్ని టీడీపీ పాలకొండ నియోజకవర్గం ఇంచార్జ్ నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు ఈ వైసీపీ ప్రభుత్వ పాలనతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నిత్యవసర సరుకులు పెరుగుదల, డీజిల్ పెట్రోల్ ధరలు పెరుగుదల, ఉపాధి లేక వలసలు పోవుట అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

# అంకిత భావంతో విధులను నిర్వహించాలి

విశాలాంధ్ర - పార్వతీపురం: అంకిత భావంతో విధులను నిర్వర్తించి సమాజానికి మేలు చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌లు తెలిపారు. జాతీయ సివిల్ సర్వీసెస్ దినోత్సవాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ సమాజాన్ని ఒక క్రమ పద్ధతిలో నడిపించుట పౌర సేవల ఉద్యోగుల అవసరం ఉందన్నారు. సమాజంలో శాంతిభద్రతలు ఉండాలని, అసాంఘిక కార్యకలాపాలకు తావివ్వకుండా చూడాలని ఆయన చెప్పారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి తరువాత మన దేశ అభివృద్ధికి అనుగుణంగా సివిల్ సర్వీస్‌లో మార్పులు తీసుకు వచ్చారని, ప్రభుత్వ విధానాలు అమలులో పౌర సేవల ఉద్యోగుల పాత్ర కీలకమని తెలిపారు. జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు జాతీయ సివిల్ సర్వీసెస్ దినోత్సవ ఆవశ్యకతను వివరించారు. ఈసందర్భంగా జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన పార్వతీపురం రెవిన్యూ డివిజ నల్ అధికారి కె.హేమలత, జిల్లా పంచా యతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం .వి.ఆర్. కృష్ణాజీ, జిల్లానీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్ర రావు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం. దేవుళ్లనాయక్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ యు.సాయి కుమార్, సాలూరు సి.ఐ ఎస్.ధనుంజయ, ఎస్బి సీఐ ఎం. శ్రీనివాస రావు, జియ్యమ్మవలస ఎస్ఐ పి.హనీష్‌లకు అవార్డులు అందించారు.

## బాలల హక్కుల పరిరక్షణ అంగన్వాడీలదే

విశాలాంధ్ర - తెర్లాం: బాలల హక్కులను కాపాడే బాధ్యత అంగన్వాడీల దేనని ఎంపీపీ ఎన్.ఉమాలక్ష్మి తెలిపారు. శు క్రవారం మండల పరిషత్ కార్యాలయం సమావేశం భవనంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. అంగన్వాడీలు బాలికలు, బాలింతలు, గర్భిణీలు యొక్క బాధ్యతను, వారికి పౌష్టికాహారాన్ని అందించే బాధ్యత మీ అందరిపై ఉందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్.రామకృష్ణ, వైస్ ఎంపీపీ సిహెచ్ సత్యనారాయణ, జెడ్పీటీసీ ప్రతినిధి జి.రామారావు, ఐసీడీఎస్ సూపర్వైజర్ ఉషారాణి, చిట్టెమ్మ, మండల విద్యాశాఖ అధికారి జె.త్రినాథరావు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ఘనంగా జాతీయ పౌర సేవల దినోత్సవం

**విశాలాంధ్ర - విజయనగరం :** శాఖల ఉద్యోగులు సమిష్టిగా పని చేస్తూ , ప్రతి ఒక్కరి పాత్రను రాజ్యాంగ బద్ధంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పిలుపునిచ్చారు. ప్రజలకు సేవకులం అనే భావన ప్రభుత్వ సర్వీస్ లో ఉన్న ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని అన్నారు. శు క్రవారం ఉదయం కలెక్టరేట్ లో 16 వ జాతీయ పౌర సేవలు దినోత్సవానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్, జె.సి హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల సమిష్టి కృషి చెయ్యడం ద్వారా వత్తిడిని అధిగమించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. గుర్తింపు కోసం పని చేయకూడదని, మంచి పని చేస్తే గుర్తింపు దానంతటదే వస్తుందని అన్నారు. ప్రజలకు సేవలు అందించగలం అనే నమ్మకాన్ని సాకారం చెయ్యడం కోసం ఎన్నో వత్తిడిలు, ప్రలోభాలను అధిగ మించాల్సి ఉంటుందని అన్నారు. వత్తిడిని అధిగమించి ప్రజలకు పౌర సేవలు అందించడం లో సమన్వయం ద్వారా మాత్రమే సాధ్యం అవుతుందని అన్నారు. మనందరం సమిష్టిగా పని తీరు చూపడం ద్వారా జిల్లా కు మంచి పేరు వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికీ పౌర సేవల దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ మాట్లాడుతూ భారత దేశ పరిపాలన వ్యవస్థలో ప్రభుత్వ ఉద్యోగులు వెన్నెముక వంటివారని సర్దార్ వల్లభాయ్ పటేల్ పేర్కొనడం జరిగిందన్నారు. డి.ఆర్.ఓ గణపతి రావు మాట్లాడుతూ మన స్వాతంత్ర్య భారత దేశాన్ని పాలించుకునే హక్కు సాధించడం కోసం ఎన్నో త్యాగాలను చెయ్యడం ద్వారా, పోరాటాలు చేయడం ద్వారా మాత్రమే సాధ్యం అయిందని పేర్కొన్నారు. ఈరోజు మనం సాధించుకున్న స్వేచ్ఛా స్వాతంత్రాలు మన పూర్వీకులు చేసిన త్యాగాల ఫలితమే అన్నారు. వారుచేసిన త్యాగాలు స్మరించుకుంటూ విధులు, భాద్యతలు పట్ల పునరంకితం అవుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో తొలుత జ్యోతి ప్రకాశనం గావించి సర్దార్ వల్లబాయ్ పటేల్ చిత్ర పటానికి పూల మాలాలంకృతమ్ చేశారు. కార్యక్రమ అనంతరం ఉత్తమ సేవలు అందించిన పలువురు సచివాలయ సిబ్బందిని సత్క రించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎస్.ఈ ఉమా శంకర్, మెప్మా పి.డి సుధాకర్, డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ, డ్వామా పిడి ఉమా పరమేశ్వరి తదితరులు ప్రసంగించారు. వలు జిల్లా శాఖా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# 21వ డివిజన్‌లో 'గడపగడపకు మన ప్రభుత్వం'



**విశాలాంధ్ర - విజయనగరం టౌన్ :** నగరంలోని 21వ డివిజన్ అవనాపు వీధి నుండి జరిగిన గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పాల్గొన్నారు. ఆ ప్రాంతానికి చేరుకున్న ఆయనకు స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు పట్ల ప్రజల స్పందనను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు వచ్చిన ప్రభుత్వ పథకాల వివరాలతో కూడిన బుక్లెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వైసీపీ నగర అధ్యక్షులు ఆశపు వేణు, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ ఆవనాపు లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అందించడం రాష్ట్ర ప్రజల అదృష్టమని అన్నారు. మహానేత దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ఆయన అందిస్తున్న పాలన ప్రజా రంజకంగా సాగుతుందన్నారు. ఎక్కడ అవినీతి లంచగొండితనం లేకుండా నేరుగా ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందడంతో సంతోషం వ్యక్తమవుతుందన్నారు. అన్ని వర్గాలను ఆదుకునే విధంగా కార్యక్రమాలు రూపొందించి అమలు చేస్తున్న ముఖ్యమంత్రిగా రికార్డ్ సృష్టించారన్నారు. ప్రభుత్వ పథకాలు పట్ల ప్రజల స్పందనను తెలుసుకునేందుకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చక్కటి వేదికగా నిలుస్తుందన్నారు. ప్రతి ఇంటా పథకాల పంటలా సాగుతోందని కొనియాడారు. స్థానికంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి నగరాభివృద్ధికి అనేక విధాల కృషి చేస్తున్నారన్నారు. దీని ఫలితంగానే నగరం సుందరీకరణ దిశగా పయనిస్తోందన్నారు. సమస్యలు లేని డివిజన్లుగా తయారు చేయాలన్న ఉద్దేశంతో ఆయన నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. ఇరు నేతలను మరోసారి ప్రజలు గెలిపించి నగరం మరింతగా అభివృద్ధి చెందే అవకాశాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ రేవతి దేవి, సహాయ కమిషనర్ ప్రసాదరావు, స్థానిక కార్పొరేటర్ నాగవల్లి, తవిటి రాజు, రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి,కనకల గిరి, కాళ్ళ సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన

**విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ :** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో యకోహెరామా ప్రైవేట్ సంస్థ సహకారంతో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. మొత్తం 65 అభ్యర్థులు హాజరు కాక ఎంపికైన అభ్యర్థులకు రెండు నెలల శిక్షణ కాలం ఉంటుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు శిక్షణ అనంతరం ఉద్యోగం అనకాపల్లిలో కల్పించడం జరుగుతుందని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఉరిటి సాయికుమార్ తెలిపారు.

## 25న బహిరంగ వేలం

**విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ :** పురపాలక సంఘం పరిధిలో గల 5 త్రాగునీటి రిజర్వాయర్లు వద్ద గల ఇనుప సామగ్రి అనగా జిఐ పైపులు, ప్లాస్టిక్ పైపులు, బోర్ మెటీరియల్స్, ఎలక్ట్రికల్ మెటీరియల్ స్క్రేప్ ను మరియు పాత న్యూస్ పేపర్లును అమ్మకం నిమిత్తం కార్యాలయ ఆవరణలో ఈనెల 25వ తేదీన మంగళవారం ఉదయం 11గం.లకు బహిరంగ వేలం పాట నిర్వహించబడునని మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పలనాయుడు తెలిపారు. కావున ఆశక్తి గల వారు సదరు వేలం పాటనందు పాల్గొనవలసినదిగా కోరారు. వేలం పాట వివరాల కొరకు కార్యాలయం పని గంటలలో సంప్రదించాలన్నారు.

## సీఐడీ నోటీసులను ఖండిస్తూ న్యాయవాదుల విధులు బహిష్కరణ

**విశాలాంధ్ర - శృంగవరపుకోట :** సీఐడీ పోలీసులు విజయవాడలోని పలువురు న్యాయవాదులకు నోటీసులు ఇవ్వటాన్ని ఖండిస్తూ శృంగవరపుకోట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు శుక్రవారం కోర్టు విధులను బహిష్కరించారు. ఒక రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడినందుకు సీనియర్ న్యాయవాదులకు సీఐడీ నోటీసులు జారీ చేయడాన్ని వారు తప్పుపట్టారు. ఈ సందర్భంగా శృంగవరపుకోట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అల్లు సత్యాజీ, కార్యదర్శి డబ్ల్యు.ఎస్.శర్మ తదితరులు మాట్లాడుతూ న్యాయవాదులకు 160 సీఆర్పీసీ నోటీసులు ఇచ్చి వారి భావ ప్రకటన స్వేచ్ఛను సీఐడీ హరిస్తోందని విమర్శించారు. ఇటీవల రాష్ట్రంలో న్యాయ వాదులపై జరుగుతున్న దాడులు, హత్యలకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని సూచించారు. మన రాష్ట్రంలో కూడా న్యాయవాదుల పరిరక్షణ చట్టాన్ని అమలు చేయాలని కోరారు. రాష్ట్ర బార్ కౌన్సిల్, విజయనగరం జిల్లా అసోసి యేషన్ ఆదేశాల మేరకు తదుపరి కార్యాచరణ ఉంటుంద న్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు బి.త్రిమూర్తులు, వియ్యపు రమణ, టీవీఆర్ మూర్తి, బి.సత్యనారాయణ, ఆర్.సత్యనారాయణ, జి.చిట్టిబాబు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## రీసర్వేతో భూసమస్యలు పరిష్కారం : తహశీల్దార్ శ్రీనివాసరావు

**విశాలాంధ్ర - శృంగవరపుకోట :** రీసర్వేతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తహశీల్దార్ డి.శ్రీనివాసరావు అన్నారు. ఎస్.కోట మండలం, కిల్తంపాలెం పంచాయతీలో మూడవ దశ డ్రోన్ సర్వే ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఇప్పటికే మండలంలో 15 పంచాయతీల పరిధిలోని 37 గ్రామాల్లో భూముల రీసర్వే పూర్తయిందని, రెండు గ్రామాల్లో సర్వే రాళ్లు కూడా వేయటం జరిందని వెల్లడించారు. ఇక కొండమీద ఉన్న కురిడి, గూనపాడు తదితర ప్రాంతాల్లో ఇటీఎస్ విధానంలో భూముల సర్వే చేపట్టడం జరుగుతుందని తెలిపారు. భూముల రీసర్వే ప్రక్రియను మండల సర్వేయర్, సచివాలయాల సహాయ సర్వేయర్లు విజయవంతంగా పూర్తి చేయాలని తహశీల్దార్ శ్రీనివాసరావు సూచించారు. ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, సర్పంచ్ సుంకరి ఈశ్వరరావు తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వేతో భూములకు వివాదాలు తలెత్తని విధంగా శాశ్వత హద్దులు ఏర్పడతాయని, భూవివాదాలు సమసి పోతాయని, రెవెన్యూ కార్యాలయాలు చుట్టూ తిరగడం, లంచాల గోల, కోర్టుల్లో భూ వ్యాజ్యాలు నమోదు తగ్గుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రీసర్వే డీటీ లావణ్య, సర్వేయర్, అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖాధికారి సస్పెన్షన్ పై పునఃపరిశీలన చేయాలి

**విశాలాంధ్ర - సీతానగరం :** పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖాధికారి డాక్టరు ఎస్ డి.వి రమణను రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ సస్పెండ్ చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని పునః పరిశీలనచేసి సస్పెన్షన్ ఎత్తివేసేచర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. గురువారం రాష్ట్ర విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి పాలకొండ డివిజన్లో స్కూల్ల సందర్శన సమయంలో పాఠ్యపుస్తకాల పంపిణీ సక్రమంగా జరగలేదన్న కారణంతో జిల్లా విద్యాశాఖాధికారిని సస్పెన్షన్ చేసిన సంగతి తెలిసిందే.దీంతో మంచిఅధికారిగా పేరున్న వ్యక్తిని సస్పెన్షన్ చేస్తూ జారీచేసిన ఉత్తర్వులపై పునరాలోచన చేయాలని పి ఆర్ టి యు, ఏపీటీఎఫ్ మన్యం జిల్లా అధ్యక్షులు వోలేటి తవిటినాయుడు, మరడాన శివున్నాయుడు, రాష్ట్ర ఏపీటీఎఫ్ నాయకురాలు చుక్క శ్రీదేవి, దాసరి వెంకట నాయుడులు కోరారు. వారితో పాటు మండల పిఆర్టియు అధ్యక్ష, కార్యదర్శులు మరిశర్ల జగదీష్, అలజింగి నాగ భూషణరావు, ఏపిటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు తట్టికోట గౌరునాయుడు, పోల సత్యనారాయణ, యుటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు ఒమ్మి రామకృష్ణ, పల్లి శ్రీనివాసరావులు కూడా సస్పెన్షన్ ఎత్తివేసే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఆశ్రమ పాఠశాలలు అప్ గ్రేడ్ చేయాలి

### ప్రవీణ్ ప్రకాష్‌కి ఎమ్మెల్యే కళావతి వినతి

**విశాలాంధ్ర - సీతంపేట :** సీతంపేట పిఎంఆర్సి భవనం వద్ద ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ కి ఆశ్రమ పాఠశాల లు ఇంటర్ వరకు అప్ గ్రేడ్ చేయాలని పాలకొండ శాసనసభ్యురాలు కళావతి వినతి పత్రం అందించారు. సింగిల్ టీచర్ ఉన్న పాఠశాలలోనూ, విద్యార్థులు అధికంగా ఉన్న ఉన్నత పాఠశాలలలోనూ, పిల్లల హాజరు, ఫోటోలు అప్లోడ్ మొదలగు పనులు నిమిత్తం అదే గ్రామమునకు చెందిన వాలంటీర్ని గానీ, సచివాలయ పరిధిలో ఉన్న వెల్ఫేర్ అసిస్టెంట్ని గానీ నియమించాలని కోరియున్నారు.పాలకొండ నియోజకవర్గ పరిధిలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో మరియు పోష్టు మెట్రిక్ లలో కుక్ లు, కమాటీలు, సిక్ రూములను ఏర్పాటు చేయించ వలసినదిగ, ఏఎన్ఎంలు నియమించ వలసినదిగా కోరియున్నారు. పాలకొండ నియోజకవర్గ పరిధిలో గల గిరిజన ప్రాంతాలలో కువీ మరియు సవర భాష వాలంటీర్లను నియమించ వలసినదిగా కోరారుగిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల, మల్లి., గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల, సామరెల్లి. గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలికలు), హడ్డుభంగి, గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల, సీతంపేట గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల, దోనుబాయి పాఠశాలలను ఇంటర్మీడియట్ వరకు అప్ గ్రేడ్ చేయ వలసినదిగా మరియు ఇంటర్మీడియట్ నందు సీట్ల సంఖ్య పెంచ వలసినదిగా ఎమ్మెల్యే కోరారు.

## మోడీ పాలనకు వ్యతిరేకంగా సీపీఐ ఇంటింటి ప్రచారం

### నియోజకవర్గ సభ్యులు మద్ది కృష్ణ

**విశాలాంధ్ర - వేపాడ :** కేంద్రంలో నరేంద్ర మోడీ చేస్తున్న నిరంకుశ మతోన్మాద పరిపాలనకు వ్యతిరేకంగా సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచార కార్యక్రమం చేపట్టారు. శుక్రవారం మండల కేంద్రమైన వేపాడ వల్లంపూడి గ్రామాల్లో ఎస్ కోట నియోజకవర్గం సిపిఐ కార్యవర్గ సభ్యులు మద్ది కృష్ణ ఆధ్వర్యంలో ప్రచార బేరీలో భాగంగా ఇంటింటికి తిరిగి మోడీ చేస్తున్న పరిపాలన మోసాలను ప్రజ లకు తెలియజేశారు. మోడీని సాగనంపేందుకు రాష్ట్ర ప్రజలంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అలాగే దేశాన్ని ధనికులకు తాకట్టు పెట్టేందుకు సన్నా హాలు చేస్తున్నారని అందులో భాగంగానే విశాఖ స్టీల్ ప్లాంటును ప్రైవేటీకరణ చేసేందుకు పూనుకున్నారని అలాంటి మోడీను గద్దె దించే వరకు పోరాటం తప్పదని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కండిపల్లి భీముడు, కోన అప్పారావు, నర్సింగరావు, బి. అప్పలనాయుడు, వి గౌరీ, సన్యాసినాయుడు, సిపిఎం నాయకులు మద్దిల రమణ పాల్గొన్నారు.

## 300 మంది పేదలకు చీరల పంపిణీ

**విశాలాంధ్ర - వేపాడ :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా వేపాడ మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు సమకూర్చిన 300 చీరలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్ చేతుల మీదగా పేదలకు పంపిణీ చేశారు. నారా చంద్రబాబు నాయుడు జన్మదిన పురస్క రించుకొని ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేశారు. చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ఆర్థిక సంక్షోభంలో కూరికి పోయిందని రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల నాయకుడు చంద్రబాబు నాయుడు అయినని కొనియాడారు. మళ్ల తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆ దిశగా రాష్ట్ర ప్రజలు ఆలోచిస్తున్నారని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు పి.వెంకటరమణ ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి బోజంకి మహేష్ గుంటపల్లి దేముడు నాయుడు, గోకేడ నాగభూషణం, అచ్చం నాయుడు, నిరుజోగి అమ్మ తల్లి నాయుడు, వేచలపు జగ్గు బాబు గోరుపోటి రాము గుమ్మడి గణేషు కె అప్పలనాయుడు చల్ల వెంకటరావు, కోన సత్య రావు గోకేడ సత్యం రంది మహేష్ అధిక సంఖ్యలో పాల్గొని చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలు జరిపారు.

## మోడీ రాక్షస పాలన నుంచి ఈ దేశాన్ని కాపాడండి

### రాజాం నియోజకవర్గంలో సిపిఐ, సీపీఎం ఆటో ప్రచారం ప్రారంభం

**విశాలాంధ్ర - రాజాం :** రాజాం అంబేత్కర్ సెంటర్ నుండి పట్టణంలో సిపిఎం సిపిఐ పార్టీలు ప్రచారం చేపట్టాయి. బిజెపి ప్రభుత్వం తొమ్మిదేళ్ల కాలంలో దేశాన్ని అధోగతి పాలు చేసిందని, దేశ సంపదను ఆదాని అంబానీకి అమ్మేస్తూ దేశాన్ని అప్పులు ఊబిలోకి నెట్టిందని కుల మతాల పేరుతో దేశంలో చిచిరేపుతుందని సిపిఎం పార్టీ నాయకులు కాకి సురేష్ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్ నాగభూషణం అన్నారు. ప్రజలందరూ దేశంలో బిజెపిని ఓడించకపోతే ప్రజాస్వామ్యం పెద్ద ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు ఇప్పటికే గ్యాస్ డీజిల్ పెట్రోల్ నిత్యవసర వస్తు ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. జీఎస్టీ పేరుతో ప్రజలను నిలువునా మోడీ ప్రభుత్వం దోపిడీ చేస్తుందని అన్నారు. ఈ దుర్మార్గమైన పరిపాలనకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటంలోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఇలా కార్యవర్గ సభ్యులు కృష్ణ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కనకరాజు, అప్పారావు,సిపిఎం నాయకులు విశ్వనాథం, రామ్మూర్తి, తిరుపతిరావు, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# బాలల చట్టం అమలులో పోలీస్ పాత్ర కీలకం

### రాష్ట్ర పాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ కేసలి అప్పారావు

**విశాలాంధ్ర - విజయనగరం క్రైమ్ :** రాష్ట్రములో బాలల న్యాయ చట్టం అమలు, బాలల హక్కుల పరిరక్షణ విషయంలో పోలీస్ అధికారులు పాత్ర కీలకమైనదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శు క్రవారం జరిగిన నేర సమీక్ష సమావేశంలో కేసెలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసలి అప్పారావు మాట్లాడుతూ బాల్య వివాహలు,బాల కార్మికులు బాలల పై లైంగిక వేదింపులు, బాలలు మత్తు పదార్థాలు మరియు మాదక ద్రవ్యాలు వినియోగం, మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాల వంటి వాటిని నియంత్రించడంలో పోలీస్ అధికారులు గ్రామ,వార్డ్ మహిళా పోలీస్ సిబ్బంది భాగస్వామ్యమై నిరోధించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని అన్నారు.గ్రామాలలో గల బాలల హక్కుల పరిరక్షణ కమిటీలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు సహకారం తీసుకోవాలని సూచించారు.పాఠశాలల, కళాశాలల నిర్వహించబడుతున్న ప్రాంతాల్లో మత్తు పదార్థాలు, గుట్కాలు అమ్మకాలు జరగకుండా పోలీస్ సిబ్బంది పర్యవేక్షణ చేయాలని సూచించారు. బాలికలు కోసం నిర్వహిస్తున్న వసతి గృహాలు పరిసర ప్రాంతాలలో పోలీస్ సిబ్బంది పర్యవేక్షించాలని తెలిపారు.ఆపరేషన్ ముష్కన్ వంటి కార్యక్రమాలును చేపట్టాలని కోరారు. గత వారం లో జరిగిన బాలికల అదృశ్యం కేసు దర్యాప్తు 24 గంటల్లో చేదించి నందుకు పోలీస్ సిబ్బంది కి అభినందలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గెడ్డం ఉమ మాట్లాడుతూ పోక్సో కేసుల్లో విచారణ త్వరితగతిన ఉన్నతస్థాయి అదికారులుతో చేపట్టి బాధిత బాలలు కు న్యాయం చేయాలని సూచించారు. సంఘటన జరిగిన వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించదానికి పోలీస్ సిబ్బంది సహకరించాలని కోరారు. రాష్ట్రంలో ఏ ఒక్క బాలికకు అన్యాయం జరగకుండా,హక్కులు ఉల్లంఘన కాకుండా పోలీస్ అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు గడ్డం ఉమా, బాలల సంక్షేమ సమితి చైర్మన్ జీ.హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యాన్ని ఉద్యోగులపై నెట్టడం మానుకోవాలి

### ఏపీ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బాలకాశి

**విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్/బెలగాం :** ప్రభుత్వ వైఫల్యాన్ని ఉద్యోగులపై నెట్టడం మానుకోవాలని, వీర ఘట్టం కెజిబివి స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ సస్పెండ్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఏపి సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. బాలకాశి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు పుస్తకాలు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదని, ఏ స్కూల్లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, ఎన్ని పుస్తకాలు అందించాలి, పుస్తకాల డిస్ట్రిబ్యూట్ చేసే యాజమాన్యం వేరేగా ఉందని, స్కూల్లో ఉండే ఇన్చార్జి ప్రిన్సిపాల్ మా స్కూల్ కి పుస్తకాలు రాలేదని పై అధికారులు దృష్టికి మాత్రమే తీసుకెళ్లగలుగుతారని, పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టం కెజిబివి ఇన్చార్జి ప్రిన్సిపాల్ మండల స్థాయి అధికారి దృష్టికి తీసుకెళ్లినా 8వ తరగతి విద్యార్థులకు సరిపడే ఇంగ్లీష్ మీడియం మ్యాథమెటిక్స్ పుస్తకాలు రాకపోతే ఆ తప్పును స్కూల్ ప్రిన్సిపాల్ మీదకు నెట్టి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ వీరఘట్టం కెజిబివి స్కూల్ ప్రిన్సిపాల్‌ని సస్పెండ్ చేయడాన్ని ఎపి సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటి ఖండిస్తుందన్నారు. సస్పెన్షన్ ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని, సస్పెండ్ చేయడం వల్ల సమస్య పరిష్కారం కాదని లోపాలు సరిదిద్ది మెరుగైన సేవలు అందించే విధంగా మనం కృషి చేయాలని చెప్పి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ స్వయంగా కింద స్థాయికి మెసేజ్లు పెట్టారని, మరి ఇప్పుడు ప్రభుత్వ వైఫల్యాన్ని ఉద్యోగులపై నెట్టడం మంచిది కాదని భావిస్తున్నామన్నారు.

రాత్రి 11 గంటలకు పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టం కెజిబివి స్కూల్ పర్యటన సంద ర్భంగా డిఈవో, జిసిడిఓ, వీరఘట్టం మండల విద్యాశాఖ అధికారి, కెజిబివి స్కూల్ ప్రిన్సిపాల్ నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేయడానికి ఖండిస్తూ, ఇన్చార్జి ప్రిన్సిపాల్ కి సంబంధం లేని అంశంతో బాధ్యులను చేసి సస్పెండ్ చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులు రద్దు చేసి తిరిగి విధుల్లో నియమించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు సరిపడే పుస్తకాలు చాలా స్కూల్లో రాలేదని విషయాన్ని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ తీసుకొని వెళుతున్నామని, దీని మీద సమగ్ర విచారణ జరిపించాలని, పిల్లలకు సరిపడే పుస్తకాలు ఎందుకు ఇవ్వలేదు సమగ్ర దర్యాప్తు చేసి బాధ్యులపై చర్య తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఆ చర్యలు అన్ని గాలికి వదిలేసి ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు ఇవ్వడం ఇది ఉద్యోగ వ్యతిరేక చర్యని భావిస్తూ వీరఘట్టం కెజిబివి స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ సస్పెండ్ చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులు వెంటనే రద్దుచేసి తిరిగి విధుల్లోకి చేరే విధంగా ఆదేశాలు ఇవ్వాలని ఏపీ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జెఎసి రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేస్తున్నదన్నారు.

రేపు జూన్ నుండి ప్రారంభమయ్యే విద్యా సంవత్సరానికైనా పునరావృతం కాకుండా ఇంగ్లీష్, తెలుగు మీడియం పుస్తకాలు పిల్లలందరికీ సరిపడే విధంగా ముద్రించి విద్యా సంవత్సరం ప్రారంభమైన వెంటనే ఇవ్వాలని కోరుతున్నామన్నారు.

## గంగన్నపాడులో ఉపాధి హామీ పనులు తనిఖీ

**విశాలాంధ్ర - తెర్లాం :** మండలంలో గంగన్నపాడు గ్రామం రాగాల చెరువులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో ఎస్ రామకృష్ణ శుక్రవారం తనిఖీ చేశారు. ప్రతి వేతన దారుడు యొక్క మస్టర్లను వారి వారి మెట్లు వద్ద ఉంచాలని అలాగే మెట్లు వేతనదారులకు మస్టర్లను వచ్చిన వారికి వేయలనే ఆయన సూచించారు. ప్రతి వేతన దారుడు గరిష్ట వేతనము అనగా 257రూపాయలు వచ్చే విధంగా టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ రెండు పూటలు కొలతలను వేసి పని అప్పగించాలని ఆయన తెలిపారు. అలాగే వేసవితాపము బారిన పడకుండా పనికి వచ్చినప్పుడు త్రాగునీరు, మరియు మజ్జిగ తెచ్చుకోవాలని ఆయన తెలిపారు.

## శ్రీ లక్ష్మిగణపతి ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ సెర్మనీ వేడుకులు

**విశాలాంధ్ర - విజయనగరం టౌన్ :** పట్టణం లో గల కె ఎల్ పురం లో ఉన్నటువంటి శ్రీ లక్ష్మిగణపతి ఇంగ్లీషుమీడియం స్కూల్ లో ప్రిన్సిపాల్ పద్మజరాజు ఆధ్వర్యంలో శుక్రవారం గ్రాడ్యుయేషన్ సెర్మనీ వేడుకలు నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కిషోర్ చంద్రదేవ్ వర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ నుండి ప్రైమరీకి ప్రైమరీ నుండి హైస్కూల్‌కి ప్రమోట్ అయ్యా విద్యార్థులుకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ అందించారు అనంతరం పిల్లలను మొబైల్ ఫోన్‌లకు దూరంగా ఉంచాలని పిల్లలు అభివృద్ధిలో ఉపాధ్యాయలతో పాటు తల్లి తండ్రులు ఉండాలని మంచి నడవడికతో పెంచాలని తెలియజేసారు. గణితం, సైన్స్ రాష్ట్రస్థాయి ఒలింపియాడ్ పరీక్షల్లో 2వ, 4వ, 5వ స్థానం పొందిన విద్యార్థులుతో పాటుగా 28 మంది విద్యార్థులుకు గోల్డు మెడల్స్, బహుమతులు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయలు, సిబ్బంది పాల్గొన్నారు.

## వంట మనిషని తొలగించడం అన్యాయం

**విశాలాంధ్ర - బెలగాం :** బలిజిపేట మండలం పి.చాకరాపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గత 20 సంవత్సరాలు నుండి వంట చేస్తున్నటువంటి తట్టికోట గణమ్మను రాజకీయ నాయకుల ఒత్తిడితో అకారణంగా తొలగించడం అన్యాయమని సిఐటియు నాయకులు అన్నారు. ఈమేరకు శుక్రవారం ఎడిఈఓ కు వినతిపత్రాన్ని అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గణమ్మ, బెవర శారద అనే ఇద్దరు నెలకొక్కరు చొప్పున వంట చేసుకుంటున్నారని, ఏప్రిల్ నెల వంట బెవర శారదమ్మ వంటచేయవలసి ఉండగా ఆమె చేయలేదని, ఈ విషయం గణమ్మకు స్కూలు హెడ్ మాస్టర్ ఎం.అప్పలనాయుడు ఎటువంటి సమాచారం తెలియజేయలేదని పైగా ఇద్దరు మానేసినట్టు తప్పుడు తీర్మానం చేయించి మండల ఎంఈఓకి పంపించడం చాలా అన్యాయమని, తట్టికోట గణమ్మ వంట చేయనని, మానేస్తానని గానీ హెడ్ మాస్టర్ కు చెప్పలేదని అయితే హెడ్ మాస్టారు వంట చేయడానికి రావద్దని కొత్తవారిని వంటకి పెట్టుకున్నామని చెప్పారని కావున 20 సంవత్సరాల నుండి వంట చేస్తున్న తట్టికోట గణమ్మకి వంట నిర్వహణ ఇవ్వాలని కోరుతూ జిల్లా ఎడిఈఓ కి వినతి పత్రం అందచేశామని, ఎడిఈఓ పరిశీలన చేసి న్యాయం చేస్తామని చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన నిర్వహణ సంఘం జిల్లా కార్యదర్శి వై. శాంతికుమారి, శ్రామిక మహిళ నాయకురాలు వి. ఇందిర, పట్టణ సిఐటియు నాయకులు గొర్లి వెంకటరమణ, సూరిబాబు, తట్టికోట గోవిందనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సైబరు మోసాలను ఛేదించేందుకు ప్రత్యేక చర్యలు

### మాసాంతర నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ ఎం.దీపిక

**విశాలాంధ్ర - విజయనగరం క్రైమ్ :** సైబర్ నేరాలకు పాల్పడే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి, సైబర్ నేరాలు నియంత్రణకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఎం. దీపిక శుక్రవారం జరిగిన మాసంలో నేర సమీక్ష సమావేశంలో పోలీస్ అధికారులను ఆదే శించారు. ఈ పోలీసు స్టేషనుల్లో నమోదైన సైబరు మోసాలను జిల్లా ఎస్పీ సమీక్షించి, వాటిని ఛేదిం చేందుకు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. సైబరు నేరం జరిగిన తీరును బాధితుల నుండి తెలుసుకొని, వారు పోగొట్టుకున్న నగదును తిరిగి తెప్పించేందుకు, సంబంధిత బ్యాంకు అధికారుల సహకారంతో మోసాలకుపాల్పడిన నేరస్థులు ఆర్థిక లావాదేవీలు జరపకుండా వారి బ్యాంకు అకౌంటుల నిలుపుదల చేయాలన్నారు. సైబరు మోసాలకు పాల్పడిన నిందితుల ఫోను నంబర్లును సేకరించి, వారి చిరునామాలు, కాల్స్ తో కేసులను ఛేదించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. నార్కోటిక్ డ్రగ్స్ కేసుల్లో మత్తు పదార్థాలు, గంజాయి అక్రమ రవాణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి జిల్లాకు వచ్చి, లాడ్జిల్లో బస చేసిన వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత లాడ్జి యజమానులు తప్పనిసరిగా ఆయా పోలీసు స్టేషనులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమా వేశంలో సెబ్ అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్, విజయనగరం ఇన్ చార్జ్ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ బి.మోహనరావు, దిశ మహిళా పిఎస్ డిఎస్పీ ఎం.వెంకటేశ్వర్లు, డిటిసి డిఎస్పీ వీరకుమార్, న్యాయ సలహాదారులు వై. పరశురాం, డిపిఓ ఎఓ వెంకట రమణ, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సభ

**విశాలాంధ్ర - విజయనగరం టౌన్ :** పట్టణంలో రింగురోడ్డు నారాయణ పాఠశాల పైడితల్లిభవన్లో శుక్రవారం పదవ తరగతి విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు వీడ్కోలు సమావేశ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు ప్రభావతి దేవి, ఎజియమ్ శివరాం, ఆర్.ఐ జీవన విజయ్ సాగర్ , ఉన్నత పాఠశాల కో- ఆర్డినేటర్ రాజేష్ విచ్చేసారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రేపటి రోజున ఒక డాక్టర్, ఇంజనీర్, లాయర్, కలెక్టర్ల వంటి ఉన్నత శిఖరాలను అధిరోహించి భావితరాలకు బాటలను నిర్మించే వారిగా మంచి భవిష్యత్తు ఉండాలని ఆశీర్వదించారు. రాబోయే పదవతరగతి విద్యార్థులకు విద్య ఆవశ్యకతను, సమయం విలువలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది కూడా పాల్గొని విద్యార్థులకు ప్రోత్సహిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.